# రబీ సీజన్‌కు రాష్ట్రానికి సమృద్ధిగా యూరియా

- ఇతర ఎరువులను కేటాయించిన కేంద్రం
- కేటాయింపులో పూర్తి సహకారం, చొరవ చూపించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

వివరాలు 2లో...




18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 6 జనవరి 2025
పేజీలు 8

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

- అధికారంలోనికి వచ్చిన ఆరు నెలల్లోనే ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు
- ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** అధికారంలోనికి వచ్చిన ఆరు నెలల్లోనే ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు శ్రమిస్తున్నారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆదివారం తోట్లవల్లూరు మండల పరిధిలోని చినపులిపాక, బొడ్డపాడు మిగతా 2లో...



# నాణ్యత లోపంగా... సిమెంట్ రోడ్ల నిర్మాణం

- మామూళ్ల మత్తులో ఇంజనీరింగ్ శాఖ అధికారులు
- క్వాలిటీ కంట్రోల్ అధికారుల తనిఖీలు శూన్యం

2

# రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఏచూరి రాము ప్రమాణ స్వీకారం





**నందిగామ, జనవరి 5, మేజర్ న్యూస్:** నందిగామ పట్టణ టీడీపీ అధ్యక్షులు ఏచూరి రాము రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్‌గా ఆదివారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ముందుగా నందిగామ పట్టణం నుండి విజయవాడకు భారీ ర్యాలీ నిర్వహించారు. పలు వురు కూటమి నాయకులు ఏచూరి రాముకు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో వాసవి యువసేన కార్యదర్శిగా పలు స్వచ్ఛంద నిర్వహించారు. 2014లో నందిగామ పట్టణ మొదటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఐదో వార్డు మిగతా 7లో

- భారీగా తరలి వెళ్లిన కూటమి శ్రేణులు
- నందిగామ నుంచి విజయవాడ వరకు భారీ ర్యాలీ
- పలువురు కూటమి నాయకుల శుభాకాంక్షలు
- ఆర్యవైశ్య సంక్షేమానికి కృషి చేస్తాను
- రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ ఏచూరి రాము

(మొదటిపేజీ తరువాయి)

### రబీ సీజన్ కు రాష్ట్రానికి సమృద్ధిగా యూరియా

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విడుదల చేసిన పత్రికా ప్రకటన లో రాష్ట్రానికి రబీ సీజన్ పంట కాలానికి అవసరం మేర అన్ని రకాల ఎరువులను లక్ష్యానికి మించి కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేటాయింపుల్లో ముఖ్యముగా దేశీయముగా తయారయ్యి సరఫరాకు అందుబాటులో వుండే స్వదేశీ యూరియా ను ఒక లక్ష టన్నుల మేర కేటాయింపు చేయడంలో పూర్తి స్థాయి సహకారం,చొరవ చూపి కేంద్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పంటలకు యూరియా అవసరం ఏర్పడిన సరైన సమయములో యూరియాను కేటాయించినందుకు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కి కృతజ్ఞతలు, అభి నందనలను అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ సంచాలకులు డిల్లీరావు వారికి తగిన సూచనలను తెలియజేస్తూ, ప్రస్తుత పంట పరిస్థితులకు వినియోగం ఎక్కువగా వున్న యూరియా ను రాష్ట్రానికి సమృద్ధిగా కేటాయిం చిన దృష్ట్యా, రైతులకు యూరియా ఎరువును సకాలములో అందించటానికి పంపిణీ ఏర్పాట్లు చేయవలసినదిగా కోరారు.తద్వారా ఎరువులు అందుబాటులో వుండే దృష్ట్యా వ్యాపారులు ఎక్కువ ధరలకు అమ్మటం కానీ,నల్ల బజారుకు తరలించడం వంటి వాటిని నిరోధించవచ్చని తెలిపారు.

## నాణ్యత లోపంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం



**జగ్గయ్యపేట: జనవరి 05, మేజర్ న్యూస్ :** మండలంలోని కె.అగ్రహారం గ్రామంలో నిర్మించిన సిమెంట్ రోడ్లు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా అక్రమార్జునే ధ్యేయంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్ల నిర్మాణం కోసం ఆ గ్రామం పక్కనే ఉన్న పాలేరు నుండి మట్టితో కూడిన ఇసుక (దుబ్బ ఇసుక)ను రోడ్ల నిర్మాణానికి ఉపయోగించడం జరుగుతుందనే సమాచారం ఆధారాలతో సహా ముందుగానే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారికి తెలిపినప్పటికీ కాంట్రాక్టర్ ఇచ్చిన మామూళ్ల మత్తులో ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్ కి సహకరించినట్లుగా తెలుస్తుంది. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను కూడా పాటించలేదని వారు తెలిపారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ తో చదును చేయవలసి ఉన్నప్పటికీ అదే గ్రామంలో పాత గృహాలను పడవేస్తే వచ్చిన వ్యర్థాలను ఉపయోగించినట్లుగా తెలుస్తుంది. ఈ విధంగా కాంట్రాక్టర్ నాసిరకం ఇసుక సిమెంటు గ్రావెల్ ను ఉపయోగించి సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రజాప్రతినిధుల ఆదేశాలను ఖాతరు చేస్తూ అధికారులు, కాంట్రాక్టర్లు కొమ్మక్కై నాణ్యత లోపంగా సిమెంట్ రోడ్లను నిర్మాణం చేయడం పట్ల ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం





(మొదటిపేజీ తరువాయి)

గ్రామాల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్డపాడు లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేయడంతో పాటు రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంటలమయంగా మార్చిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అప్పుల బారి నుండి రక్షించడంతో పాటు అభివృద్ధి చేసేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే పామర్రు నియోజకవర్గం పరిధిలో ఈ నెలాఖరునాటికి గుంతలు మరమ్మతులు చేయడం ద్వారా గుంతలు లేని రోడ్లను చూపబోతున్నామన్నారు. జవాబు దారితనంతో పాటు బాధ్యతాయుతంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 27 కోట్ల రూపాయల వ్యయంతో 462 సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ పనులు 80% పూర్తయ్యాయని మార్చిలోగా ఈ పనులు పూర్తవుతాయన్నారు. తోట్లవల్లూరు మండలానికి సంబంధించి ఇప్పటికే కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరిన్ని నిధులు రానున్న కాలంలో అందిస్తామన్నారు. నియోజవర్గంలో రోడ్ల మరమ్మతులకు సంబంధించి ఆరు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. ముందుగా ఆయన చినపులిపాక గ్రామం వద్ద 40 లక్షల రూపాయలతో వల్లూరుపాలెం – కంకిపాడు ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతుల పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం బొడ్డపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు కోటి 60 లక్షలు రూపాయలతో ఏర్పాటు చేయనున్న రచ్చబండ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

ఈ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ సుమన్, ఆర్ అండ్ బి ఏ ఈ ఎస్ మల్లికార్జున్, బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ రావు, కార్యదర్శి రమాదేవి లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిషన్ మోడ్‌తో పనిచేసి

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

**ఏపీ భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉంది**

**విజయవాడ కంటే మిన్నగా జరగాలి**

**ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయండి**

**అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం**

**ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అందరూ కలిసికట్టుగా మిషన్ మోడ్ తో పనిచేసి జనవరి 8న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రధాని ఏపీ వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. అందరూ సింగిల్ ఏజెండాతో పనిచేయాలని, గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు అధికారులు, కూటమి నేతలు బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లకు సంబంధించి విశాఖ కలెక్టరేట్ లో ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని పర్యటనకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రుల బృందం దిశానిర్దేశం చేసింది.




**ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం**

ప్రధాన మంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం అని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మోడీ ఎంతో మద్దతుగా నిలుస్తున్నారని, ఏ రాష్ట్రానికి కేటాయించని ప్రాజెక్టులను, నిధులను ఏపీకి కేటాయించారని మంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని ఫాస్ట్ ట్రాక్ లో పెట్టేందుకు కేంద్ర మద్దతు చాలా అవసరం. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే నినాదం. ఇదేదో కేవలం ఉత్తరాంధ్రకు సంబంధించిన పర్యటన కాదు.. మొత్తం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు సంబంధించినది. మనం కూడా సింగిల్ ఎజెండాతో బూత్ స్థాయిలో మానిటరింగ్ చేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి. అందుకు తగ్గట్లుగా ప్రధాని రోడ్ షో, బహిరంగ సభకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి. గతంలో విజయవాడలో జరిగిన ప్రధాని రోడ్ షో కంటే మిన్నగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ విజయవాడ రోడ్ షో, చిలకలూరిపేటలో జరిగిన బహిరంగ సభల గురించి ప్రధాని ప్రస్తావిస్తుంటారని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు.

**సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలి**

ప్రధానమంత్రి రోడ్ షో కు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని మంత్రుల బృందం పోలీసు ఉన్నతాధికారులకు సూచించింది. ఎంతమంది తరలివచ్చినా ఎలాంటి ఆంక్షలు విధించకుండా అందరినీ అనుమతించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. రోడ్ షో ను విభాగాల వారీగా విభజించి ప్రజాప్రతినిధులకు, అధికారులకు బాధ్యతలు అప్పగించారు. రోడ్ షో, బహిరంగ సభలకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను మూడు పార్టీల నుంచి ఒక్కొక్క ప్రజాప్రతినిధి చొప్పన సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ప్రజలు సురక్షితంగా తమ ఇళ్లకు చేరేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ సభలో నియోజకవర్గాల వారీగా బ్లాక్‌లు ఏర్పాటుచేయాలని, ప్రజాప్రతినిధులు సమన్వయ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.

**బహిరంగ సభకు 3 లక్షల మంది హాజరు**

ప్రధాని బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు 3 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందుకు తగ్గట్లుగా వసతులు, భోజన సదుపాయం కల్పించాలని మంత్రుల బృందం ఆదేశించింది. జనసమీకరణ, పార్కింగ్, పాస్ ల పంపిణీపైనా సమావేశంలో చర్చించారు. ద్విచక్ర వాహనాలపై వచ్చేవారికీ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ప్రధాని బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రుల బృందం**

జనవరి 8వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం పరిశీలించింది. ప్రాంగణం మొత్త కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# అవనిగడ్డ నియోజకవర్గంలో 40వేల సభ్యత్వాలు లక్ష్యంగా పనిచేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అవనిగడ్డ నియోజకవర్గంలో విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని తెలుగుదేశం నేత పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారాన్ని చేపట్టిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయని, దీంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల, తెలుగుదేశం పార్టీ పట్ల సానుకూలత పెద్ద ఎత్తున పెరిగిందని అన్నారు. ఈ సానుకూలత కారణంగా ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకొనేందుకు ముందుకు వస్తున్నారని, దీంతో ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 32000కు పైగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయని గోవర్ధన్ తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాలతో ఆరంభంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొంత నిదానంగా జరిగినప్పటికీ ప్రస్తుతం ఆరు మండలాల్లో ఈ కార్యక్రమం వేగంగా జరుగుతోందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా నిర్వహించేందుకు పార్టీ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని వారు ఆరు మండలాల్లో పార్టీ శ్రేణులను కలుపుకొని సభ్యత్వాలు నమోదు చేస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సభ్యత్వం తీసుకొనే ప్రతీ కార్యకర్తకు 5లక్షల రూపాయల ప్రమాద భీమా అందిస్తున్నారని ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి, పార్టీ అభిమానుల్లో పెద్ద ఎత్తున తీసుకు వెళ్లాలని గోవర్ధన్ సూచించారు. రాబోయే వారం రోజుల్లో నియోజకవర్గంలో 40000 సభ్యత్వాలు పూర్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించుకున్నామని ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ నేతలంతా కలసి కట్టుగా పని చేయాలని గోవర్ధన్ కోరారు.

## మెట్లపల్లిలో పులి సంచారం కలకలం రేపింది



**గన్నవరం, జనవరి 5, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామం బయట పామాయిల్ తోట వద్ద నుంచి కొండగట్టు పైకి తెల్లవారుజామున 3 గంటలకు పులి, దాని పిల్లలు రోడ్డు దాటిందని ఆర్టీసీ కండక్టర్ బొకినాల రవికిరణ్ ఆదివారం చెప్పాడు. గన్నవరం ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రవికిరణ్ తెల్లవారుజామున రెండున్నర గంటలకు తన ఇంటి వద్ద నుండి విధులు నిర్వహించడానికి సగ్గురు, మెట్లపల్లి మీదుగా గన్నవరం వస్తుండగా పులి పిల్లలు రోడ్డు దాటుతుండటం చూసి భయాందోళనకు గురైనట్లు తెలిపాడు. స్థానిక రైతులకు గ్రామస్తులకు జరిగిన విషయాన్నీ తెలుపగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం అటవీశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**విజయవాడ,మేజర్ న్యూస్:** సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రా లు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయాలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పాలకాయతిప్ప మెరైన్ ఎస్ఐగా టి.పూర్ణ మాధురి



**కోడూరు మేజర్ న్యూస్ :** మండలం పాలకాయతిప్ప మెరైన్ ఎస్ఐ గా టి పూర్ణ మాధురి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహిస్తున్న ఏకే జిలాని రిటైర్మెంట్ కొరకు ఏలూరు రేంజ్ కి రిపోర్ట్ చేయగా బంటుమిల్లి శివారు వర్ల గొందితిప్ప ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న పూర్ణ మాధురి పాలకాయతిప్పకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మెరైన్ సిబ్బంది ఎస్సై కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**గుడివాడ, మేజర్ న్యూస్:** ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. స్పెక్ట్రం డయాగ్నస్టిక్స్ సహకారంతోశ శిబిరం నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దీవెన, ప్రతిమలు తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు, రక్త పరీక్షలు కూడా నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. స్పెక్ట్రమ్ వైద్యులతో పాటు అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బైక్ ర్యాలీ



**మొవ్వ (జనవరి 5) మేజర్ న్యూస్:** మొవ్వ మండల ఆర్యవైశ్య సంఘం, మొవ్వ వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం సభకు మద్దతు తెలుపుతూ మండల కేంద్రమైన మొవ్వ నుంచి కూచిపూడి వరకు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ ధర్మాన్ని కాపాడాలని ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు నినాదాలు చేశారు. ఈ బైక్ ర్యాలీలో మండల, గ్రామస్థాయి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలోని 65 మంది వృద్దులకు పెద్దలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. శీతాకాలంలో పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని శ్రీ సీతారామ సేవా ట్రస్ట్ వారి సౌజన్యంతో గ్రామంలోని వృద్దులకు పెద్దలకు పేదల కు ప్రత్యేకించి శీతాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని చలి నుండి రక్షించుకునేందుకు ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బచ్చు ప్రభాకర్ రావు, బచ్చు గౌతం, కమ్మిలి రమేష్, బచ్చు దీప్చంద్, ఎం. కృష్ణయ్య, కమ్మిలి సాయి భార్గవ రాము పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం పెద పారుపూడి మండలం యలమర్రు గ్రామానికి చెందిన మూల్పూరి ప్రసాద్(64) పమిడిముక్కల మండలం గోపువానిపాలెం అడ్డరోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా ఉయ్యూరు లోని ప్రైవేట్ పాఠ శాలకు చెందిన బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే పమిడిముక్కల ఎస్సై బి. శ్రీను సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నిర్మాణంలోని ఇంటిపై నుంచి జారిపడి తాపీమేస్త్రి మృతి.



**గుడివాడ, మేజర్ న్యూస్:** నిర్మాణంలో ఉన్న ఇంటిపై నుంచి తాపీమేస్త్రి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందిన సంఘటన గుడివాడ పట్టణ స్థానిక పెదఎరుకపాడు 25వ వార్డులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తాపీ మేస్త్రి పసుపులేటి నరేష్ మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న గుడివాడ టూ టౌన్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## సూపర్‌హీరోతో వార్షిక రీఛార్జ్ పోర్ట్‌ఫోలియోను పటిష్టం చేసిన వి

**విజయవాడ మేజర్ న్యూస్:** పరిశ్రమలో మొదటిసారిగా సూపర్‌హీరో పథకాన్ని ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి తీసుకువచ్చింది. ఇది రాత్రి 12 నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య అపరిమిత డేటాను వినియోగించుకునే అవకాశం అందిస్తుంది. అధిక వేగవంతమైన డేటా కోసం ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇది రూపొందించబడింది. వార్షిక ప్యాక్‌లు లేదా మనీ ఆఫర్‌ల కోసం వెతుకుతున్న కస్టమర్‌ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్లను తీసుకురావటంలో భాగంగా విలో మూడు అత్యుత్తమ విలువ కలిగిన వార్షిక రీఛార్జ్ అవకాశాలను తీసుకువచ్చింది. ఇవినెలవారీ ప్లాన్‌లతో పోలిస్తే 25 శాతం అదనపు ఆదా చేయటంతో పాటుగా సంవత్సరమంతా వినోదం, నిరంతరాయ మొబైల్ డేటా అవసరాలను కూడా తీర్చగలవు. ఈ ప్రయోజనాలతో పాటు, వినియోగదారులు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ లైట్ వంటి ఓటిటి సబ్‌స్క్రిప్షన్‌లను కూడా పూర్తి సంవత్సరం పాటు ఆనందించవచ్చు.

## 6వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 6వ తేదీ సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.కార్యక్రమానికి హాజరయ్యే వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు మాత్రం ఉదయం 9:30లకే హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఎమర్జెన్సీ వైద్య సేవల్లో ఆధునిక ఆవిష్కరణలు




**అత్యవసర సమయంలో ప్రతి క్షణం కీలకమే**

**సత్వర స్పందన.. ప్రభావవంతమైన చికిత్సలతో మెరుగైన ఫలితాలు**

**కామినేనిలో అంతర్జాతీయ స్థాయి అత్యవసర చికిత్సా విభాగం**

**ఎమర్జన్సీ చికిత్సల నిర్వహణపై అకడమిక్ సీఎంఈ ప్రోగ్రాంలో కామినేని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ఆర్ఎస్ వర్ధన్**

**విజయవాడ మేజర్ న్యూస్ :** వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక ఆవిష్కరణల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్సలు అందించే అవకాశం లభిస్తోందని కామినేని హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ఆర్ఎస్ వర్ధన్ అన్నారు. కామినేని హాస్పిటల్స్ ఎమర్జన్సీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎమర్జన్సీ చికిత్సల నిర్వహణపై అకడమిక్ సీఎంఈ ప్రోగ్రాం నిర్వహించారు. కామినేని హాస్పిటల్స్ లో ఆదివారం జరిగిన ఈ సదస్సులో డాక్టర్ ఎన్ఆర్ఎస్ వర్ధన్ ప్రసంగిస్తూ.. అత్యవసర సమయంలో ప్రతి క్షణం కీలకమేనని, సత్వర స్పందనతో పాటు ప్రభావవంతమైన చికిత్సలను అందించడం ద్వారా రోగి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. రోగి పరిస్థితిని కచ్చితంగా నిర్ధారించి, అవసరమైన నిపుణుల నేతృత్వంలో చికిత్సలను అందించాల్సివుంటుందని వివరించారు. వివిధ విభాగాల వైద్య నిపుణులు, సాంకేతిక సంపత్తి అందుబాటులో ఉంటే అత్యవసర పరిస్థితులను సక్రమంగా నిర్వహించవచ్చని అన్నారు. కామినేని హాస్పిటల్స్‌లోని అత్యవసర చికిత్సా విభాగంలో అంతర్జాతీయ స్థాయి వైద్య పరికరాలు, అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని తెలియజేశారు. డయాగ్నస్టిక్ సర్వీసులు, కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, రేడియాలజీ, ఆంకాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ తదితర మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలతో కామినేని హాస్పిటల్స్‌లో అత్యున్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలందిస్తున్నట్లు డాక్టర్ వర్ధన్ వెల్లడించారు. తొలుత, డాక్టర్ టి.వి. నారాయణరావు, రిటైర్డ్ ఎడిషనల్ డీఎంఈ డాక్టర్ సూర్యశ్రీ, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఎన్ పవన్ కుమార్, సీనియర్ పర్మనాలజిస్ట్ డాక్టర్ వినతి, కామినేని క్లస్టర్ హెడ్ సునీల్ తదితర ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో మారుమూల ప్రాంతాల్లో




ఆరోగ్య అత్యవసర పరిస్థితుల నిర్వహణ గురించి సమగ్రంగా చర్చించారు. వ్యాధి నిర్ధారణ, పలు రకాల చికిత్సల గురించి వివిధ విభాగాల నిపుణులు విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. సంబంధిత అంశాలపై సభ్యుల సందేశాలను నివృత్తి చేశారు. కామినేని క్లస్టర్ హెడ్ సునీల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సీఎంఈ ప్రోగ్రాంకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రెండు క్రెడిట్ పాయింట్లను కేటాయించినట్లు తెలిపారు. నవీన ఆవిష్కరణలు, చికిత్సా విధానల గురించి వైద్యులకు అవగాహన పెంపొందింపజేసేందుకు కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అనేక సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. ఇటువంటి వైద్య విజ్ఞాన సదస్సుల నిర్వహణ ద్వారా ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు అవకాశం లభిస్తుందని సునీల్ పేర్కొన్నారు.



## శ్రీ జలదీశ్వరుని సేవ లో - తెదేపా కేంద్ర ఆహ్వాన కమిటీ సభ్యులు పరుచూరి కృష్ణ

**ఘంటసాల, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయ ఆహ్వానకమిటీ సభ్యులు పరుచూరి కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఘంటసాల జలధీశ్వరాలయం దర్శించి విశేష పూజలు నిర్వహించారు. వారికి దేవాలయ అభివృద్ధి కమిటీ తరుపున సన్మానించారు. తదుపరి ఇటీవలన నూతనముగా ఎన్నికైన సందర్భాన శ్రీకాకుళం డిసి (ఇరిగేషన్) డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు అయినపూడి భానుప్రకాష్ ను సన్మానించారు. ఈకార్యక్రమాన్నిదేవాలయ అభివృద్ధి కమిటీ తరుపున కృష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ నిర్వహించారు. దేవాలయ అర్చకులు చావలి కృష్ణకిషోర్ పూజాదికాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందించారు

## శ్రీకాకుళేశ్వర స్వామికి విశేష పూజలు - విక్కృతి దంపతులు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం లో కొలువైయున్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో లక్ష తులసి పూజ, కుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. అగ్నిహోత్రం భాస్కరాచార్యుల వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళేశ్వర స్వామికి శాంతి కల్యాణం, కుంకుమార్చన, లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించగా, ప్రముఖ పారిశ్రామిక వేత్త, శ్రీ విక్కుర్తి రాఘవయ్య ట్రస్ట్ చైర్మన్, విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు దంపతులు శాంతి కళ్యాణంలో పాల్గొని, విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు అందించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు కుంకుమార్చనకు హాజరయ్యారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని విక్కుర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు.

## మోపిదేవి, హంసలదీవి సందర్శించాలని గణపతి సచ్చిదానంద స్వామిని కోరిన ఎంఎల్ఏ మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమలోని ప్రముఖ క్షేత్రాలైన మోపిదేవి హంసలదీవి క్షేత్రాలను అనుచర గణంతో సందర్శించాలని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. ఆదివారం విజయవాడలో శ్రీగణపతి సచ్చిదానంద స్వామిని, బాలస్వామి శ్రీ దత్త విజయా నంద తీర్ధ స్వామీజీ లను దర్శించుకుని వారి ఆశీస్సులు తీసుకున్నారు. మోపిదేవి, హంసలదీవి సందర్శించవలసిందిగా బుద్ధప్రసాద్ వారిని కోరారు. గణపతి సచ్చిదానంద స్వామి మాట్లాడుతూ సాగర సంగమం వద్ద కృష్ణమ్మ పాదుకలను ప్రతిష్టించిన సన్నివేశాన్ని మరువలేనని, ఈసారి పర్యటనకు వచ్చినప్పుడు వస్తానని చెప్పారు. ఆయన వెంట సమాచార కమిషన్ పూర్వ కమిషనర్ ఐలాపురం రాజా పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** 524 జి.ఒ. రద్దుచేసి జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి పదోన్నతులు కల్పించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావులు తెలిపారు. ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి పోస్టులు పంచాయతీ రాజ్ విభాగానికి చెందినవి, ఇవి పూర్తిగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకే సంబంధించినవేనని ఉద్ఘాటించారు. ఎం.ఇ.ఒ. పోస్టులు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల పోస్టులేనన్నారు. ఎం.ఇ.ఒ పోస్టులు జిల్లా కేడర్ పోస్టులు, లోకల్ క్యాడర్ గా ఆర్గనైజ్ చేయబడినవి కావని వివరించారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పోస్టులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన లోకల్ క్యాడర్ పోస్టులని తెలిపారు. ఎం.ఇ.ఒ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పోస్టులు వేర్వేరు, విభిన్నమైన నిబంధనలతో ఉంటాయని ఉదహరించారు. పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలకన్నా వేరన్నారు. జి.ఒ.ఎం. ఎస్.నంబర్. 524 కేశవులు అండ్ ఓర్స్ తీర్పులో ప్రతిపాదిత సూత్రాలను అతిక్రమించిందని వివరించారు. జి.ఒ. ఎం. ఎస్. నంబర్ 524ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ద్వారా ఎం.ఇ.ఒ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జి.ఒ.ఎం.ఎస్. నెంబర్: 605, (18-12-1986), జి.ఒ.ఎం.ఎస్. నెంబర్: 66 (13-2-1989) ప్రకారం ఎం.ఇ.ఒ పోస్టులు పంచాయతీ రాజ్ విభాగానికి చెందినవి, వీటిని మండల విద్య, మహిళా, శిశు సంక్షేమ అధికారిగా పేరు మార్చారని అన్నారు. జి.ఓ.ఎం. ఎస్.నంబర్. 170 (09-05-2002) ప్రకారం, ఎమఈవోల జీతాలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పరిధిలో తీసుకోవడం జరుగుతోందని అన్నారు. జి.ఒ.ఎం. ఎస్. నంబర్: 10 మేరకు ఎంఈఓ పోస్టులన్నీ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల వేనని పేర్కొన్నారు. ఆర్పి నంబర్: 109/1982, ఆర్: సి :నెంబర్‌బీ 2017/2003 ప్రకారం, ఎం.ఇ.ఒ పోస్టులు జిల్లా కేడర్ పోస్టులు, లోకల్ క్యాడర్ పోస్టులు కావని తెలిపారు. జి.ఒ.ఎం.ఎస్. నెంబర్: 529 (14-05-1976) ప్రకారం, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పోస్టులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన లోకల్ క్యాడర్, జోనల్ పోస్టుల ని వివరిస్తూ.. ఒ.ఎ. నోట్. ప్రకారం రాష్ట్రపతి ఆమోదం లేనిదే గెజిటెడ్ అప్గ్రేడేషన్ చెల్లదన్నారు.కేశవులు తీర్పు (పేరా 95) ప్రకారం, స్థానిక క్యాడర్ పోస్టుల పవిత్రతను రాష్ట్రపతి ఆమోదం లేకుండా ఉల్లంఘించకూడదు. పేరా 96 ప్రకారం, జోనల్ పోస్టులను ఇతర పోస్టులతో విలీనం చేయడం లేదా వాటి పవిత్రతను కలుషితం చేయడం సాధ్యం కాదని పేర్కొంటూ.. తీర్పు ప్రకారం లోకల్ కాడర్ గా ఆర్గనైజ్డ్ కాబడిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పేరు మార్చడం కానీ, అప్గ్రేడ్ చేయడం గానీ, డీ గ్రేడ్ చేయడానికి, వీలీనం చేయడానికిగాని వీలు లేదని ఉటంకించారు. జి.ఒ.ఎం.ఎస్. నెంబర్: 524 లో అనేక లోపాలు ఉన్నాయని స్పష్టం చేశారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పోస్టులను ఎం.ఇ.ఒ పోస్టులుగా రీడిసిగ్నేట్ చేయడం ద్వారా, స్థానిక క్యాడర్ సమగ్రతను అడ్డుకుంటోందని తెలియపరిచారు. రాష్ట్రపతి ఆమోదం లేకపోవడం, సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన ప్రకారం ఈ జి.ఒ. అతిక్రమిస్తుందని వక్కాణించారు. జి.ఒ. ఎం. ఎస్.నెంబర్: 524ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.ఇ.ఒ పోస్టులను అర్హులైన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాజీ పఠాన్, లంకా దుర్గా ప్రసాద్,కేసాని ప్రభాకర్, రవి కుమార్, గంపా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నలుమూలలా చెక్కర్లు కొడుతున్న ఎస్.ఎస్.ఆర్. "బయోగ్రఫీ" పేపర్లు !



సీనియర్ పాత్రికేయులు, సామాజిక సేవకులు ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు



ఎస్.ఎస్.ఆర్. బయోగ్రఫీ ఆవిష్కరించిన పెదన శాసన సభ్యులు కాగిత



ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు " బయోగ్రఫీ" హైదరాబాదు, నిజాంపేట్‌లో ఆవిష్కరించిన మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి, పలువురు ప్రముఖులు.

**అమరావతి మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా కావలి తాలూకా చిన క్రాక అనే కుగ్రామంలో జన్మించిన ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ములో దాదాపు అన్ని జిల్లాలలో పరిచయమైన వ్యక్తి కావడంతో ఆయన గురించి తెలుసుకోవాలని ఆయన బంధు మిత్రులు ఆకాంక్షిస్తున్నారు. దీంతో ఎస్.ఎస్.ఆర్. బయోగ్రఫీ పేపర్లు అన్ని జిల్లాలలో ప్రజల చేతిలో వున్నా యంటే అతిశయోక్తి కాదేమో! తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ లోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ఎస్.ఎస్.ఆర్. "బయోగ్రఫీ" ఆవిష్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా బంటుమిల్లి లో ఈనెల 30 తేదీన జరిగిన నియోజక వర్గం ఎలెక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో పెదన ఎం.ఎల్. ఎ. కాగిత కృష్ణ ప్రసాద్ ఎస్.ఎస్.ఆర్. ఆంజ నేయులు "బయోగ్రఫీ" ఆవిష్కరించడం విశేషం. సినిమా నిర్మాత భిక్షపతి ఈ సందర్భంగా ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులును అభినందించారు. ఎస్.ఎస్. ఆర్. ఆంజనేయులు పూర్తి పేరు శ్రీధరమల్లె సీతారామాంజనేయులు. ఆయన తల్లి దండ్రులు పేర్లు, కీ.శే. శ్రీధరమల్లె వెంకట సుబ్బారావు, తల్లి కనక లక్ష్మమ్మ, కావలి తాలూకా జలదంకి మండలంలోని చినక్రాక అనే కుగ్రామం లో జన్మించిన ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు హైస్కూల్ విద్యవరకు ప్రస్తుత బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలో 10 వ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం ఇంటర్మీడియట్ చదువుకున్నారు. ఆయన 1978 లో కృష్ణా జిల్లా బంటుమిల్లి లో టైప్ మరియూ షార్ట్ హ్యాండ్ ఇనిస్టిట్యూట్ నెలకొల్పారు. పాత్రికేయునిగా దాదాపు 18 ఏళ్ళు పనిచేసిన ఎస్. ఎస్.ఆర్.కి చాలా మంది అభిమానులు ఉన్నారు. సామాజిక పరంగా, ఆధ్యాత్మిక సేవకునిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని పలుచోట్ల ఆయనకు అభిమానులున్నారు. శ్రీకాకుళం నుండి రాయలసీమ వరకు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలో కూడా ఎస్.ఎస్.ఆర్. బయోగ్రఫీ" పేపర్లు రాష్ట్రం నలుమూలలా చెక్కర్లు కొట్టడం ఆయనకున్న క్రేజ్ కు నిదర్శనం. తెలుగు రాష్ట్రాలలో పెద్దఎత్తున బంధు మిత్రులు వున్న ఎస్.ఎస్.ఆర్. కుటుంబ సభ్యులు ఆయన "బయోగ్రఫీ" పలువురు ప్రముఖులు విడుదల చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ను సత్కరిస్తున్న సూర్య దిన పత్రిక కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా మేనేజర్ ఇన్ కె. సతీష్, ఐ.ఆర్.మీడియా ఎం.డి. బళ్ళ రాధా కృష్ణ, కాగిత రాంబాబు తదితరులు.

# షిరిడి సాయి మందిర వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఆ గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలో జరిగిన అఖండ సాయి సంకీర్తన కార్యక్రమాన్ని వీరు తిలకించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహి ళలు, సాయి భక్తులు పాల్గొని సాయి నామాన్ని జపించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సత్కరించారు.

# 6 నుండి 68వ జాతీయ స్కూల్ గేమ్స్ వాలీబాల్ టోర్నమెంట్‌కు అన్ని ఏర్పాట్లు




స్టేట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ, జనరల్ అబ్జర్వర్ జి. భానుమూర్తి రాజు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 6వ తేదీ సోమవారం నుండి 10వ తేదీ వరకు నగరంలోని సిద్దార్థ జూనియర్ కాలేజ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే 68వ జాతీయ స్కూల్ గేమ్స్ వాలీబాల్ టోర్నమెంట్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్టేట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ, జనరల్ అబ్జర్వర్ జి. భాను మూర్తి రాజు తెలిపారు. నగరంలోని సిద్ధార్థ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ లో భాగంగా నిర్వహించే అండర్ 19 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ కు చేసిన ఏర్పాట్లపై మీడియా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6వ తేదీ సోమవారం నుండి 10 వ తేదీ వరకు ప్రతిష్టాత్మక ఈవెంట్ కు దేశం నలుమూలల నుండి 26 జట్లు పాల్గొని, వారి ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు పోటీపడతరన్నారు.

టోర్నమెంట్ లో క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొం టూ అన్ని జట్లకు, అధికారులకు సౌకర్యవంతమైన ఆరు 3-నక్షత్రాల హోటళ్లలో ఆతిథ్యం, బస ఏర్పాటు చేశామన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులకు వారి ఆహార అలవాట్లు ప్రాధాన్యతలకు అనుగుణంగా అన్ని రకాల దక్షిణ, ఉత్తర భారత వంటకాలు అందుబాటులో ఉంచామ న్నారు. క్రీడాకారులు, అధికారులకు ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాలు సందర్శిం చేందుకు వీలుగా ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం ఫ్లడ్‌లైట్ వెలుగుల్లో అన్ని సౌకర్యాలతో నాలుగు కోర్టులతో సహా ఆరు జాతీయ స్థాయి వాలీబాల్ కోర్టులలో మ్యాచ్‌లు నిర్వహించబడతాయన్నారు. లీగ్-కమ్-నాకౌట్ ఫార్మాట్ లో పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిం చేందుకు 17 ఆర్గనైజింగ్ కమిటీలు సమన్వయంతో అందుబాటులో ఉంచామ న్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఎటువంటి లోటుపోట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్టేట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ, జనరల్ అబ్జర్వర్ జి.భానుమూర్తి రాజు అన్నారు.

## 6 నుంచి విజయవాడలో రెండు రోజుల పాలీటెక్ ఫెస్ట్




**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ విజయవాడలో ఈ నెల 6, 7 తేదీల్లో రెండురోజుల పాటు పాలీటెక్ ఫెస్ట్ (2కే24-25) నిర్వహించనుంది. నగరంలోని లబ్బీపేట, ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఈ ఫెస్ట్ జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ ఫెస్ట్ జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిప్లొమా విద్యార్థులు టెక్నికల్ ప్రాజెక్టుల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది ఉత్తమ వేదికగా నిలవనుంది. ఈ ఏడాది పాలీటెక్ ఫెస్ట్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు, మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రివర్యుల దార్శనికతకు అనుగుణంగా పాఠశాల, కాలేజీ విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి.గణేశ్ కుమార్ మార్గనిర్దేశంలో జరగనుంది. ఈ స్టేట్ లెవెల్ మీట్‌లో 107 పాలిటెక్నిక్స్ నుంచి 249 ప్రాజెక్టులు ప్రదర్శించడం జరుగుతుంది.

## శ్రీకాకుళేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రామ్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలో శ్రీకాకుళం వేంచేసియున్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఆదివారం దర్శించుకున్నారు. భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులచే లక్ష తులసి పూజ, నవ గ్రహ హోమం, శాంతి కళ్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దేవస్థానానికి విచ్చేయగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ చందన అలంకరణ శోభితుడైన స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అధికారులు, వేద పండితులు ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు.

## పరిశుద్ధ రాజు సేవలు అనిర్వచనీయం




**మొవ్వ (జనవరి 5) మేజర్ న్యూస్:** యేసే జవాబు పరిచర్య అధ్యక్షులు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు సేవలు అనిర్వ చనీయమని మొవ్వ మండలం అంబేద్కర్ యువజన సంఘం నేతలు కొని యాడారు. ఆదివారం లైఫ్ గ్రౌండ్‌లో ఆదరణ లేని 200 మంది వృద్ధులు వికలాంగులకు 200 చొప్పున పరిశుద్ధ రాజు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మొవ్వ మండల అంబేద్కర్ యువజన సంఘం నేతలు పరిశుద్ధ రాజు చేస్తున్న సామాజిక సేవలను అభినందిస్తూ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నేతలు బండి సహదేవుడు, కొప్పుల రాజేంద్ర, రవి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, బాలకృష్ణ, గోపి, రామారావు, నాగేంద్రం పలువురు వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.




## హైందవ శంఖారావానికి భారీగా తరలిన హిందూ బంధువులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన హైందవ శంఖారావం బహిరంగ సభకు అవనిగడ్డ నాగాయలంక కోడూరు మండలాల నుండి హిందూ బంధువులు భారీ గా తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం నుండి బస్సులు, కారులు, ద్విచక్ర వాహనాలతో కదం తొక్కుతూ కదలి వెళ్లారు. ఆర్ఎస్ఎస్. బిజెపి. విహెచ్పి లోనుండి కోలా శ్రీమన్నారాయణ, తుంగల వెంకటగిరి, జివి నగరాయలు, భోగాది చంద్రశేఖర్, భూపతి సుబ్రహ్మణ్యం, గుడిసేవ విష్ణు ప్రసాద్ ల ఆద్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై స్వయం ప్రతిపత్తి కల్పించాలని, హిందూ సమాజం ప్రశ్నించడానికి ఇదే సరియైన వేదికగా విజయవాడ సమీపంలో నిర్వహించే హైందవ శంఖారావానికి వేలాదిగా తరలిరావాలని అన్నారు. హిందూ దేవాలయాల పై ప్రభుత్వాల పెత్తనం ఇంకా ఎంతకాలం అని, హిందూ దేవాలయా లకు స్వేచ్ఛను సంతరించుకుంటాయని చర్చిలకు మసీదులకు లేని ప్రభుత్వ పెత్తనం హిందూ దేవాలయ లా ఎందుకన్నారు హిందూ సమాజం ప్రశ్నించడానికి ఇదే సరి అయిన వేదిక అని ప్రతి హిందువు బాధ్యతగా గుర్తించి అఖండ హిందూ సామ్రాజ్య స్థాపనకు నాందిగా భావించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జల్లూరి భరత్, మునగాల బాలకృష్ణ, మానేపల్లి విజయ్ కుమార్, మానేపల్లి సునీల్, వి నరసింహారావు, మునగాల ఉదయ్ కుమార్, దివి విజయ్, మూడు మండలాల ప్రముఖులతోపాటు పలువురు భారీగా సభాస్థలికి తరలి వెళ్లారు.

## వైభవంగా ఆదిత్యుని శాంతి కళ్యాణం





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచేసి ఉన్న ఉషా పద్మినీ సమేత సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ఆధిత్యుఉ శాంతి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ సిద్ధాంతి పాకలపాటి రాము బ్రహ్మోత్సవంలో కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన వెంకట రామారావు, లంకేశ్వరీ దంపతుల చేతుల మీదుగా స్వామి వారి కళ్యాణం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు అంబటి భరత్ రామ్ తండ్రి శ్రీకృష్ణ ప్రసాద్ ల ఆర్థిక సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. పలు జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి శాంతి కళ్యాణం తిలకించి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తుంగల వీర వసంతరావు ఇందిరా దంపతులు పర్యవేక్షించారు.

## కాంగ్రెస్ నేత అర్జాకు సతీ వియోగం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** దివి సీమ కాంగ్రెస్ ప్రము ఖుడు అర్జా అర్జున రావు సతీమణి సదాపార్వతి (70) శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. మూడు నెలలుగా అనారోగ్యంతో విజయవాడ వైద్యశాలలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈమెకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈమె మృతికి శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, విజయ కృష్ణా గ్యాస్ ఏజెన్సీ అధినేత మత్తి శ్రీనివాసరావు తో పాటు పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సదా పార్వతి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఏపీఎం ఈఎస్ఏ నూతన అధ్యక్షులుగా నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం





**మున్సిపల్ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా టీ.నాగేశ్వర రావు**

**మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు నేటికీ కనీసం సర్వీస్ రూల్స్ కూడా లేకపోవడం బాధాకరం**

**ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలి**

**అర్హత ఉన్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దోప్పలపూడి ఈశ్వర్ ఉద్యోగ పదవీ విరమణ చేసినందున ఆదివారం జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా చేసిన తీర్మానం ద్వారా నూతన అధ్యక్షులుగా తిమ్మసర్తి నాగేశ్వరరావుని ఎంపిక చేశారు. నూతన అధ్యక్షులు తిమ్మసర్తి నాగేశ్వరరావుచే సభాధ్యక్షులు దొప్పలపూడి ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సమక్షంలో ప్రమాణం చేయించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్, కేలండర్ 2025ను బొప్పరాజు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రధాన భూమిక పోషిస్తున్న మున్సిపల్ శాఖ కార్పొరేషన్ ఉద్యోగులకు కనీసం సర్వీస్ రూల్స్ కూడా ఇప్పటికీ లేకపోవడం తీవ్ర బాధాకరం అని, నేటికీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వీస్ రూల్స్ ఆంధ్రప్రదేశ్ లో పాటించడం దారుణమని, ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఉద్యోగులకు సొంతగా సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే దశాబ్దాలుగా మున్సిపల్ శాఖలో ఒకే కెడర్ లో ఉద్యోగులు పదోన్నతులు లేకుండా పనిచేస్తున్నారని కనుక అర్హత ఉన్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిరెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షులు, ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. శంకర్, గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. అరలయ్య, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం అధ్యక్షురాలు పారే లక్ష్మి, సెక్రెటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె శివరాం ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, రాజమండ్రి, విశ్వనాధరెడ్డి, కడప, దేవరాయలు, విజయవాడ, కోశాధికారి ఎం. రవి, విశాఖపట్నం, సెక్రటరీ కళ్యాణ్ చక్రవర్తి, విజయవాడ, అమరనాథ్ రెడ్డి, చిత్తూరు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాలి సుధాకర్, తిరుపతి, జాయింట్ సెక్రెటరీ రాజేష్, విశాఖపట్నం, మోహన్ గోపాల్, మచిలీపట్నం, వెంకట కృష్ణ, మంగళగిరి, సుబ్బు, ప్రదీప్ కుమార్, రాజమండ్రి, బి శ్రీనివాసరావు రాజమండ్రి వర్మ, శ్రీకాకుళం, ఏపీ ఎంఈఎస్ఏ విజయవాడ కార్పొరేషన్ నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోం దని అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆదివారం అవనిగడ్డలో ఎమ్మెల్యేను వారి స్వగృహంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జీ. రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. మోపిదేవిలోని బీసీ ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 104 వసతి గృహాల్లో ప్రభుత్వం నూతనంగా ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు కాగా, ప్రస్తుత కృష్ణాజిల్లాలో మోపిదేవి, గన్నవరం, పోలాటితిప్ప, కూచిపూడి, అవనిగడ్డల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోపిదేవిలో ఏర్పాటు చేసిన నూతన కేంద్రాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కేంద్రంలో 8,9,10 తరగతుల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, స్పోకెన్ ఇంగ్లీష్, నైపుణ్య అభివృద్ధి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఏ. దివ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు లంకేశ్వరరావు, భాస్కరరావు, సురేష్, రాజు, నాగార్జున, విష్ణు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావ సభకు తరలివెళుతున్న హిందువులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్** గన్నవరం పరిధిలోని కేసరపల్లిలో జరిగే హైందవ శంఖారావ సభకు అవనిగడ్డ నియోజకవర్గం నుంచీ హిందూ బంధువలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తం చేయాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ హైందవ శంఖారావ సభకు చల్లపల్లి ప్రఖండ ఏరియా నుంచి సుమారు అన్ని ప్రాంతాల నుంచి 11 బస్సులు ఏర్పాటుచేశారు. దాదాపుగా 500 మందికి పైగా సభకు తరలివెళ్లారు. చల్లపల్లి ఆర్టీసీ బస్టాండ్ సెంటరులో శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి ఆలయం వద్ద నుంచీ ర్యాలీగా మహాసభకు తరలివెళ్లారు.

## ప్రజాప్రగతి సేవాసంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రజాప్రగతి సేవా సంఘం ఆధ్వర్యంలో మహీంద్రా ఫైనాన్స్ కంపెనీ వారి సీఎస్ఆర్ సేవాకార్యక్రమాల్లో భాగంగా మంగళాపురం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. జడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన శిబిరంలో డాక్టర్ భార్గవి, డాక్టర్ లక్ష్మీప్రియులు జనరల్ మెడిసిన్, న్యూరాలజీ విభాగాలకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. సుమారు 100 మంది గ్రామస్థులు శిబిరంలో పాల్గొని వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రగతి సేవాసంఘం అధ్యక్షుడు పరుచూరి వెంకటేశ్వరరావు, మహీంద్రా ఫైనాన్స్ కంపెనీ డివిజనల్ మేనేజర్ శివప్రశాంత్, హెచ్ఆర్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శివప్రశాంత్ మాట్లాడుతూ, అర్హత కలిగిన గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

## హైందవ శంఖారావంలో డిక్లరేషన్ ప్రకటించిన వీహెచ్‌పీ




**గన్నవరం, జనవరి 5, మేజర్ న్యూస్ :** హిందూ దేవాలయాలకు స్వయం ప్రసక్తి కోరుతూ హిందూ ధర్మ పరిరక్షణకు విశ్వహిందూ పర్ఫెక్ట్ ఆధ్వర్యంలో విజయవాడలోని కేసరపల్లి లో భారీ హైందవ శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభలో వివిధ పీఠాలకు చెందిన స్వామీజీలు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ గురించి ప్రసంగించారు. కవులు, రచయితలు హిందూ పురాణ గొప్పతనాన్ని విశిష్టతను వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా హైందవులు వివిధ రవాణా సాధనాల ద్వారా సభాస్థలికి తరలివచ్చారు. ఆలయాలకు పూర్తి స్వయంప్రతిపత్తి ఇస్తూ చట్టసవరణ చేయాలని, హిందూ దేవాలయాల ఆస్తులు, వ్యవస్థలపై దాడులు సరికాదని, చట్టవిరుద్ధంగా దాడులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వినాయకచవితి, దసరా వేడుకల్లో ఆంక్షలు విధించడం తగదని, ఆలయాల్లో పూజలు, ప్రసాదాలు, కైంకర్యాలు భక్తి శ్రద్ధలతో చేయాలని, వారినే ట్రస్టు బోర్డులో సభ్యులుగా నియమించాలని పలువురు తెలియజేశారు.

# 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీఐఎస్ విజయవాడ స్టాండర్డ్స్ కార్నివాల్



విజయవాడ మేజర్ న్యూస్ : విజయవాడలోని ప్రసాద్ వి. పొట్లూరి సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నాణ్యత, ప్రమాణాలపై అవగాహన కల్పించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా స్టాండర్డ్స్ కార్నివాల్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం నాణ్యమైన స్పృహ సంస్కృతిని పెంపొందించడానికి అంకితమైన రోజు కోసం విద్యార్థులు, అధ్యాపకులు, పారిశ్రామికవేత్తలు, బీఐఎస్ ని ఒకచోట చేర్చింది. కార్నివాల్‌లో సైన్స్, సాంకేతిక ఆవిష్కరణలు, దైనందిన జీవితంలో ప్రమాణాల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి రూపొందించబడిన ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్లు, ఆకర్షణీయమైన కార్యకలాపాలు, పోటీలు ఉన్నాయి. అదనపు ప్రదర్శనలు ఐఎస్ఐ-మార్క్ చేయబడిన ఉత్పత్తులు, హస్తకళలను ప్రదర్శించాయి. ప్రమాణాలకు కట్టుబడి ఉండటం యొక్క ఆచరణాత్మక ప్రాముఖ్యతను బలపరిచాయి. ప్రత్యేక రోజు కార్యక్రమంలో భాగంగా, ఇన్‌స్టిట్యూట్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో నూతన స్టాండర్డ్స్ క్లబ్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శివాజీబాబు, విభాగాధిపతి డాక్టర్ వి.జగదీష్ సమక్షంలో ప్రారంభించారు. సివిల్ ఇంజనీరింగ్. డా. బి రఘు కుమార్. హెచ్ఓడి, మెకానికల్ ఇంజనీరింగ్, డా. సి.హెచ్.పద్మనాభ రాజు, హెచ్ఓడి, ఇఇఇ విభాగం.

డాక్టర్ కె. శివాజీ బాబు నాణ్యత హామీ కోసం ఐఎస్ఐ-మార్క్ చేయబడిన ఉత్పత్తులను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. భద్రత, ప్రమాణాలకు ప్రాధాన్యతనిచ్చే సమాచారంతో ఎంపికలు చేయాలని విద్యార్థులు, హాజరైన వారిని కోరారు. విద్యావేత్తలలో నాణ్యమైన సంస్కృతిని అందించడానికి సంస్థల నుండి ఇటువంటి కార్యక్రమాలు అవసరమని సైంటిస్ట్-డి, జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎం. రమాకాంత్ సాగర్ నొక్కిచెప్పారు. డి వివేక్ వర్ధన్ రెడ్డి, సైంటిస్ట్ సి, సంవత్సరాలుగా బీఐఎస్ సృష్టించిన మైలురాళ్ళు, విజయాలను వివరించారు. అతను వివిధ ఉత్పత్తి వర్గాలకు బీఐఎస్ ధృవీకరణ యొక్క పురోగతి, విస్తరణ, కఠినమైన నాణ్యత తనిఖీల ద్వారా వినియోగదారుల భద్రత, నమ్మకాన్ని పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను కూడా తెలుసుకున్నాడు.

**ఇంటరాక్టివ్, విద్యా కార్యకలాపాలు:**

కృష్ణా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హాజరైన వారికి తమ ఉత్పత్తుల పరిజ్ఞానాన్ని వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన బీఐఎస్ లైసెన్సీల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ ఈవెంట్ విద్యార్థులకు వాస్తవ ప్రపంచ పారిశ్రామిక ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి, నాణ్యమైన ఉత్పత్తులను అన్వేషించడానికి, తనిఖీ చేయడానికి ఒక వేదికను అందించింది. నాణ్యత, ప్రమాణాల దిశగా బీఐఎస్ చేస్తున్న కృషిని ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ అభినందించారు. యువతలో స్ఫూర్తిని నింపేందుకు, వారి శాస్త్ర సాంకేతిక అవగాహనను పెంపొందించే సామర్థ్యాన్ని గుర్తించడం. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ చొరవను నాణ్యతలో స్పృహతో, ప్రమాణాల ప్రాముఖ్యతపై లోతైన అవగాహనను పెంపొందించడానికి ఒక ముఖ్యమైన దశగా గుర్తించారు.

# కొర్నేలియస్ మాస్టర్‌ని సన్మానించడం అదృష్టం





గుడివాడ, మేజర్ న్యూస్: రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1944 సెప్టెంబర్ 30న గుడివాడ వచ్చిన సందర్భంగా 5వ తరగతి విద్యార్థిగా ఉండి, ఆయన్ని కలిసిన పులపర్తి కొర్నేలియస్ మాస్టారును తాము సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయుడు బండి గోవర్ధన్ రావుతో పాటు, పలువురు దళిత సంఘ నాయకులు పేర్కొన్నారు. గుడివాడలోని 11వ వార్డులోని వడ్ల బజార్లో కొర్నేలియస్ ఇంటి వద్ద దళిత సంఘ నాయకులు మాస్టర్ ని ఆదివారం ఘనంగా సన్మానించి అడిగి తెలుసుకున్నారు. అప్పటి ఆదిమాంధ్ర సంఘ సభ్యులతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ గుడివాడ రాజేంద్రనగర్ లోని బాల, బాలికల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపనకు రావడం జరిగింది అన్నారు. అప్పటి వసతి గృహ విద్యార్థిగా ఉన్న కొర్నేలియస్, అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులతో ఉపాధ్యాయుడిగా ఎదిగి పలువురి విద్యార్థులను ఉన్నత స్థితికి చేర్చడం అభినందనీయమన్నారు.

బాబాసాహెబ్ తో దిగిన ఆనాటి ఫోటోలను చూసి, నాటి స్మృతులను కొర్నేలియస్ మాస్టర్ ని అడిగి తెలుసుకుని దళిత సంఘ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు బండి గోవర్ధన్ రావు, చింతా సువర్ణ రాజు, దాసు మోహన్ రావు, జోషి, రావూరి చిన్నా, సీటీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పుస్తకాలు పెన్నులు అందజేసిన ఎమ్మెల్యే కుమారుడు



నందిగామ, జనవరి 5, మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకలకు వచ్చే నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు ఎవరు బొకేలు, స్వీట్లు తేవద్దని పుస్తకాలు ,పెన్నులు,, విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు తీసుకు రమ్మని పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య పిలుపుకు విశేషంగా స్పందించిన కూటమి నేతలు బహుమతిగా ఇచ్చిన పుస్తకాలు ,పెన్నులు,, ఇతర సామాగ్రి నందిగామ గురుకుల్ పాఠశాల విద్యార్థులకు తన కుమారుడు సుహాన్ చేత పంపిణీ చేశారు. సామాజిక సేవ చిన్నప్పటి నుండి పిల్లలకి నేర్పడం ద్వారా సమాజానికి ఒకమంచి బాధ్యత గల పౌరుడి (రాలు) ని అందించడం మన కర్తవ్యం అన్నారు.

## భక్తులకు అన్న వితరణ



గన్నవరం, జనవరి 5, మేజర్ న్యూస్ : ఆదివారం కేసరపల్లి గ్రామంలో జరిగిన హైందవ శంఖారావం సభకు తరలివచ్చిన భక్తులకు వాసవి క్లబ్ మిత్ర గన్నవరం, ఈ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం గాంధీ బొమ్మ సెంటర్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు సుమారుగా 800 మంది అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మిత్ర గన్నవరం ప్రెసిడెంట్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరం ప్రెసిడెంట్ కృష్ణారావు, మదుపల్లి సాగర్, పృథ్వీరాజ్, కందగడ్డల అనిల్ మణికుమార్, జితేంద్ర, పవన్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, గోపేష్, రాము, మాధవి, అనూష, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఏచూరి రాము ప్రమాణ స్వీకారం



(మొదటిపేజీ తరువాయి)

ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సమక్షంలో టీడీపీ కండువా వేసుకొని జాయిన్ అయ్యారు. రెండుసార్లు నందిగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా పదవులు నిర్వహించారు. 2021 నందిగామ పట్టణ టీడీపీ అధ్యక్షులుగా పదవిని స్వీకరించారు. మున్సిపల్ ఎన్నికలలో ఐదవ వార్డు మహిళ కావడంతో రాము సతీమణి రత్నకుమారి ఐదవ వార్డు కౌన్సిలర్ గా టీడీపీ అభ్యర్థిగా నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందారు. ప్రతిపక్షంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు పట్టణ పార్టీని సమర్థవంతంగా మెజార్టీ దిశగా కృషి చేశారు. ఈ సందర్భంగా ఏచూరి రాము మాట్లాడుతూ తనకొచ్చిన పదవిని ఒక బాధ్యతగా స్వీకరించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నికి, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యలకు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నెట్టెం రఘురాం కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, కామినేని శ్రీనివాస్, టీడీపీ నాయకులు అంబికా కృష్ణ, పట్టాభి, నాగుల మీరా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న కురుమద్దాలిలో జాబ్ మేళా

**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ – సీడాప్ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల 7వ తేదీ మంగళవారం పామర్రు నియోజకవర్గం కురుమద్దాలిలో గల కొసరాజు పూర్ణ చంద్రరావు కమ్యూనిటీ హాల్ ఆవరణలో గల రూరల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో"జాబ్ మేళా" నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ సంయుక్తంగా తెలియజేసారు.

ఈ జాబ్ మేళాలో, బంధన్ బ్యాంకు లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12,000/- నుండి రూ.20,000ల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జనవరి 7న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. నరేష్ కుమార్ తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్లో తమ



Andhra Pradesh State Skill Development Corporation
(Department of Skills Development & Training, Govt. of Andhra Pradesh)
JOB MELA in KRISHNA DISTRICT
Date: 07-January-2025 ; Time: 09:30 AM
Venue: Rural Skill Development Centre, C/o Kosaraju Purna Chandra Rao Community Hall, KURUMADDALI, Pamarru Mandal

| S. NO. | COMPANY NAME | JOB ROLE | QUALIFICATION | GENDER | AGE | SALARY | VACANCIES | WORK LOCATION |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | Bandhan Bank Ltd. | Relationship Officer & Relationship Executive | Inter, Diploma, Degree | Male & Female | 21 to 30 Years | Rs. 14,500 Per Month | 30 | Across Krishna & West Godavari Districts, Vijayawada |
| 2. | MedPlus Health Services Ltd. | Pharmacist, Pharmacy Aid, Customer Service Associate | 10th, Inter, Degree, D/B/M Pharmacy with PCI License | Male & Female | 18 to 35 Years | Rs. 12,000 to 20,000 Per Month | 70 | All Over AP |

Registration Link: https://naipunyam.ap.gov.in/user-registration
Contact: 80743 70846
Command Control : 9988853335, 8712655686, 8790118349, 8790117279
SCAN ME
https://naipunyam.ap.gov.in/ AP State Skill Development AP_Skill

పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫారమ్ లతో పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో హాజరు రావాలని, మరిన్ని వివరాలకు 80743 70846, 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## కళాశాల స్థాయిలో మధ్యాహ్న భోజనం ప్రారంభం పట్ల సీఎం చంద్రబాబుకు అభినందన



### సచ్చిదానంద స్వామీజీ వ్యాఖ్యల పట్ల ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు హర్షం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి సచ్చిదానంద స్వామీజీ చేసిన సంచలన ప్రకటన పట్ల కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, జిల్లా మాజీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. డొక్కా సీతమ్మ పేరుతో కళాశాల స్థాయిలో కూడా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించి ఎందరో విద్యార్థులకు ముఖ్యమంత్రి మేలు చేశారని ఆయన పేర్కొన్నారు. కళాశాలకు దూరప్రాంతాలకు నుండి వస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన చెప్పారు.తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే "అన్న క్యాంటీన్లు" తిరిగి ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్నారు. కాయ కష్టం చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేదలకు పట్టెడు అన్నం తినే భాగ్యం కల్పించడంపై ఆయన రాష్ట్రముఖ్యమంత్రిని అభినందించారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి ఎంతో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల ముఖ్యమంత్రి కీర్తి ప్రతిష్టలు జాతీయ, ప్రపంచ స్థాయిలో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సిద్ధించడం తమ కల నిజం కాబోతుందని ఆయన చేసిన ప్రకటన పట్ల రాష్ట్ర చరిత్ర ప్రపంచ స్థాయికి చేరుకుంటుందని ఎస్ ఎస్.ఆర్. ఆకాంక్షించారు. నారా చంద్రబాబు నాయుడు "అమరావతి నిర్మాణానికి నడుంకట్టగా గత ప్రభుత్వం ధ్వంసం చేసిందని అందుకే గడచిన ఇదేళ్ళు తాము రాష్ట్రంలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టలేక పోయానని తిరిగి నారా చంద్రబాబు నాయుడు పాలన రావడం స్వర్ణాంధ్ర చేకూరుతుందని ఆశలు చిగుర్చాయని స్వామీజీ చెప్పడం మరింత ఆనందం కలుగుతోందని ఎస్.ఎస్ ఆర్. వ్యాఖ్యానించారు. అమెరికా వెళ్ళిన సందర్భంగా మీ రాష్ట్ర రాజధాని ఏది అని అక్కడివారు ప్రశ్నలు వేసిన వారికి తాము జవాబు చెప్పలేక పోయామని, నేడు "అమరావతే మా రాజధాని" అని ధీమాగా జవాబు ఇవ్వగలుగుతున్నామని స్వామీజీ చెప్పారని, నదులు అనుసంధానం చేయడం పట్ల ముఖ్యమంత్రిని స్వామీజీ సచ్చిదానంద అభినందించడం, కృష్ణమ్మ ఆశీస్సులతో ఇంద్రుడు పాలించిన అమరావతి సాధ్యం కాబోతుందని ఆయన చెప్పడం రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చినట్లయిందనీ పేర్కొన్నారు.



## ఎల్ వి ఆర్ పదవీ విరమణ అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలంలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పని చేసిన లంక వెంకటేశ్వరరావు (ఎల్ విఆర్) పదవీ విరమణ సందర్భంగా ఆదివారం గరికపర్రులోని శ్రీ సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర గౌడ సంక్షేమ- అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివ శంకరరావు, పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావును అభినందించారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, సమాజ సేవకు ఆయన జీవితం అంకితం కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** కిడ్నీ వ్యాధిగ్రస్తులకు శాశ్వత పరిష్కారం కొరకు త్వరలో కృష్ణా జలాలు అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివా సరావు పేర్కొన్నారు. మండలం లోని పెద్ద తండా, మాన్సింగ్ తండా, దీప్లానగర్ తండా, రేపూడి తండా, ఈస్ట్ మాధవరం, రేపూడి జానలగడ్డ గ్రామాల్లో నూతనంగా నిర్మించే ఓవర్ హెడ్ ట్యాంకులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ఈ మండలంలో త్రాగునీటి సమస్యతో కిడ్నీ వ్యాధికి గురి అయ్యి కొన్ని వందలమంది మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. 2014, 19 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో కృష్ణా జలాలను మండలానికి తీసుకురావటానికి రూ 50 కోట్లతో ప్రారంభించారని కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వల్ల నేటి వరకు కృష్ణాజలాలు అందలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతి పధకన పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయని, నూతనంగా 14 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసి త్వరితగతిన నిర్మాణ




పనులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే జూన్ నాటికి ఈ మండలంలో తండాలకు, గ్రామాలకు కృష్ణా జలాలు సరఫరా చేస్తామన్నారు దీని ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న కిడ్నీ వ్యాధి సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా పార్టీ కార్యాలయంలో గురుమూర్తికి సత్కారం

**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వీరంకి వెంకట గురుమూర్తిని పలువురు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుమూర్తికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయనతో కేక్ కట్ చేయించారు. చేపట్టిన పదవికి వన్నె తేవడంతో పాటు గురుమూర్తి మరెన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని సందర్భంగా వారు ఆకాంక్షించారు. గొల్లపూడి నాగేశ్వరరావు, యార్లగడ్డ రమేష్, మల్లెల విజయ్ కుమార్, మేకా సత్యనారాయణ చౌదరి, రామినేని రవి, సజ్జా రవి, గుమ్మడి వెంకటేశ్వరరావు, ఉప్పల కిషోర్ కుమార్ తదితరులు గురుమూర్తిని సత్కరించిన వారిలో ఉన్నారు.

## నకిలీల పేరుతో దివ్యాంగ పింఛన్లు ఏరివేతకు కుట్ర

### వైస్ ఎంపీపీ మహేష్



**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నకిలీ దివ్యాంగ పింఛన్లు ఏరివేత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా లెక్కలు తేల్చేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొడమంచిలి మహేష్ డిమాండ్ చేశారు. వికలాంగ పింఛన్లుగా రూ.6,000, రూ.10,000, రూ.15,000లు తీసుకునే కేటగిరీలలో వైకల్య ద్రవపత్రాలు చూపించాలని, వాళ్లు ఇంటి దగ్గర లేకపోయినా వారిని అనర్హులుగా ప్రకటిస్తామని మీడియాలో చూస్తున్నామని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడా కూడా కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవని, ఉన్న వాటిని తీసే ప్రయత్నాలు ఆపాలని ఆయన కోరారు. ఇది కేవలం కక్ష సాధింపేనని, అందరికీ న్యాయం చేస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వికలాంగులపై జాలి లేకుండా ప్రవర్తిస్తుందని విమర్శించారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని సూపర్ సిక్స్ గురించి ఆలోచన చేయటం లేదని ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని మహేష్ డిమాండ్ చేశారు.

## హైందవ శంఖారావం సభకు భారీగా ప్రజలు



**పామర్రు జనవరి 5 మేజర్ న్యూస్ :** గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన హైందవ శంఖారావం సభకు పామర్రు నుండి పెద్ద సంఖ్యలో హిందూ సోదరసోదరీమణులు తరలి వెళ్లారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ముదునూరు శివకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో వందలాది మంది ఉత్సాహంగా ఈ సభకు తరలి వెళ్లారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999